కార్మికుడు బూతుపంచాంగంతో నోరు పారవేసుకుంటున్నాడు. ఒక ఆంగ్లో ఇండియన్ లేడీ మహిళాస్వాతంత్ర్యాన్ని రుజువు చేయాలనేమో, వీళ్ళందరినీ తోసుకొని బస్సు ఎక్కబోవడంలో చౌకబారు సిల్కుగౌను పర్రున చిరిగింది. దానితో ఆ లేడీ కాళీరూపం దాల్చిందంటే నమ్మండి. నా వారసులందరినీ, "ఇడియట్స్... బ్రూట్స్" అని శపిస్తూ చేసేది లేక పక్కకు తప్పుకుంది. ఇదలాగూ మనకు లాభంలేదని నేను అలాగే నిలబడ్డాను. ఈ నిలబడడంలో మాత్రం అంతరార్థం లేదా అంటారేమో? లేకేం?... ఈ తెగిన చెప్పులజోడుతో బస్సెక్కడం, అందులో ఇంత గుంపులోనా చెప్పండి. మళ్లీ బస్సువచ్చేసరికి కనీసం అర్ధగంటైనా పడుతుంది. ఉస్సురుమంటూ పక్కకు తిరిగి చూసేసరికి ఆ సోగకండ్ల సుందరి కూడా అక్కడే నిలబడి ఉంది.

తెగిన చెప్పులను ఈడ్చుకురావడంవల్ల కాళ్ళనొప్పులు పుట్టాయి. చెప్పులమీద అమితంగా కోపంవచ్చి ఒక్కసారి వాటివైపు తీక్షణంగా చూశాను. అదే సమయానికి ఆమె నా కాళ్ళవంక చూసి, వచ్చేనవ్వును ఆపుకుంటానికి చేరుమాలను నోటికి అడ్డంపెట్టుకుంది. నావంక చూస్తూ. నాకు సిగ్గు అనిపించింది. ఎక్కడలేని అభిమానం వచ్చింది. కానీ చేసేదేముందీ?... ఆమె ఖరీదైన బట్టలు, గాండల్సు చూసి, సిగ్గుపడితేమటుకు క్రొత్తవి ఎలా వస్తాయి నాకు? సంసారభారం ఎక్కువ అవడంతో ఇటువంటి అభిమానాలు ఏనాడో వదిలేశా. మాసికలు వేసినబట్టలు, తెగిన జోళ్లూ వేసుకుంటానికి జీవితం అలవాటుపడింది. అందుకని నాకా విచారంలేదు. పైగా నేనూ ఆమెతోపాటు నవ్వి, "ఒకసారి న్యూసుపేపరు ఇవ్వండి" అని ఇంగ్లీషులోనే అడిగా. ఆమె అందించింది. దరహాసిని, బి. ఏ. అని గుండ్రంగా చక్కని అక్షరాలను చూసి నాకళ్ళు జిగేలుమన్నాయి. మాయదారి మనసు ఊరుకుంటుందా? "దరహాసినీ, మధురభాషిణీ, వదనవోష్ఠిణి" అని నాలో ఏదో తీయని రాగం బయలుదేరింది. మా శ్రీమతి ప్రచండరూపం స్ఫురణకు వచ్చి, అప్పటికప్పుడే పరాయి స్త్రీకదా అని మనసులోనే లెంపలువేసుకొని, "అప్రాప్తమనోహరి" అనే పేరుతో ఒక ఖండకావ్యాన్ని వ్రాసి, నాతోపాటు ప్రజలను కూడా విలాపింపచేద్దామనుకున్నా. కాని ఇంతకుముందే ఇదే శీర్షికతో ఎవరో వ్రాసినట్టు జ్ఞాపకం వచ్చి, ఛా... ఒకరు వాడిన పేరు మనం ఎందుకు వాడాలని ఆ ఉద్దేశాన్ని విత్‌డ్రా చేశా.

ఇంతలో రెండంతస్తుల బస్సు వచ్చి ఆగింది. వారసులు చాలామంది తగ్గడంవల్ల కుస్తీపట్టకుండానే బస్సు ఎక్కుతున్నాం. కొంతమంది ఎక్కాక ముందు దరహాసిని ఎక్కింది. నేను ఎక్కబోతూంటే, "క్రింద సీట్లు లేవు మీదంతస్తుకు వెళ్ళ" మన్నాడు కండక్టరు, ఓ పెద్ద నియంతలా పోజుపెట్టి. ఎక్కడైతేనేం, అసలు సీటు ఉందని చెప్పినందుకు కండక్టరుకు ధన్యవాదాలు తెల్పాల్సిందే కానీ. ఆ తొందరలో చకచకా మీదిఅంతస్తుకు ఎక్కాను.

రాణీగంజిలో బస్సు ఆగింది. అంతా దిగుతున్నారు. నేను మటుకు వెంటనే దిగకుండా ఆలోచనలో పడ్డాను. చూస్తూ చూస్తూ చెప్పులు బస్సులో వదిలిపోవడానికి మనసు పనకొడుతున్నది. పాపం! రెండుసంవత్సరాలనుంచి నాపాదాలను ఆశ్రయించుకొని ఉన్నాయనే మమకారం నన్ను పీడించింది. ఇందులో నీ స్వార్థం లేదా అంటారేమో, లేకేం బోలెడంత వుంది. ఈ నెలలో బడ్జెట్టు అనుకున్నదానికంటే దాటేపోయింది. మరి ఇహ చెప్పులకు ఎక్కడనుంచి తేనూ? అందువల్ల మళ్లీకాస్త రిపేరీ చేయిస్తే అధమం మరో నెలైనా గడపవచ్చని, పైనెలలో ఎలాగో తంటాలు పడి కొందామనీ నిర్ణయించుకున్నాను. కాని, రిపేరీ చేయించడానికి కూడా వీలులేకుండా ఉన్నాయి. ఊఁ... అంతగా అయితే, ఇంకో అణా ఆ చెప్పుల దర్జీవాడికే ఇచ్చి గట్టిగా ప్రయత్నిస్తే సరి




అనుకున్నా. అసలు ఇప్పుడు బస్సు దిగి ఇంటిదాకా నడవడం ఎలాగా అనిపించింది. చీకటి పడుతున్నదిగా, అయినా ఇప్పుడు చెప్పులున్నదీ లేనిదీ ఎవరు చూడొచ్చారులే అని మనస్సుకు సరిపెట్టుకున్నా.

దరహాసిని న్యూసుపేపరు బుద్ధిపూర్వకంగా కాకపోయినా, అవసరాన్నిబట్టి కొట్టివేయాలనుకున్నా. ఆమె ఈపాటికి దిగిపోయేఉంటుందని చెప్పులజోడు ఆ న్యూసుపేపరులో కట్టి, అందరికంటే చివరికే దిగాను. గుండె దడదడ కొట్టుకుంది, దరహాసిని అక్కడే నిలబడటంచూసి. ఒకసారి నా కాళ్లవంకా ఒకసారి పేపరులో కట్టిపట్టుకున్న చెప్పుల జోడువంకా చూసి నవ్వింది. మనస్సు కళుక్కుమంది నాకు. సిగ్గుతో అభిమానంతో ఆ కారుకింద పడి చావాల్సిందే కానీ, ఈ ఘటం డెబ్భై అయిదేళ్లదాకా గ్యారంటీ అని ఒక జ్యోతిష్కుడు చెప్పడంవల్ల చావ లేకపోయాను. తడబడే మాటలతో, "క్షమించాలి...... పేపరు" అన్నాను. "పరవాలేదు లెండి" అంటూ ఆమె సిద్ధంగా ఉన్న స్టేషన్ బస్సులో ఎక్కింది. అమ్మయ్య బ్రతుకుజీవుడా అనుకున్నాను. మొదట, నలుగురిలో ఎంత రభస కావాల్సివస్తుందోనని భయపడ్డాను. అందులో ఆమె బి. ఏ. చదువుకున్న మహిళ. ఛడామడ నాలుగూ తిడితే నా గతేంకానూ?... ఇంకా నయం... ఇవాళ్ల లేచినవేళ మంచిదేఅయింది. అయినా ఇంత స్వల్పవిషయానికే ఆమె తొందర పడకుండా నా పిచ్చికాని.

తెలిసినవాళ్లెవరైనా కనబడతారేమో ఎలారా భగవంతుడా అనుకొంటూ, ఫుట్‌పాత్ మీదుగా నడుస్తున్నాను, వరాగ్గా తలొంచుకొని. కాని, అనుకున్నవన్నీ సక్రమంగా జరిగేటిస్తే ఇహ లేనిదేముందీ? నేనూ ఈపాటికి కనీసం, ఏ.ఎమ్. ఎల్. ఏ. నో అయేవాణ్ణి, "ఏంరోయ్!......నిటారుగా దిక్కులు చూస్తూ నడిచేవాడివి తలొంచుకొనినడుస్తున్నావేం ఖర్మంరా?" అన్నాడు శాస్త్రి వెనుకనుంచి వచ్చిభుజంమీద చేయివేస్తూ. నా ఒళ్లు మండిపోయిందంటే నమ్మండి. అమాంతం చాచి ఒక్క చెంపదెబ్బ తీద్దామా అన్నంత ఉడుకుమోతుతనం వచ్చినమాట నిజమే. కానీ, వాడి కండలు తిరిగిన శరీరం చూచి గప్‌చిప్‌గా ఊరుకున్నా. లేకపోతే వాడికిదేనా సమయం చెప్పండి నన్ను వరామ

(42-వ పేజీ చూడండి)

"వాళ్ళు ఇంకో మెట్టు పైకి పోతారు. స్థానిక అధికారులను లోగట్టుకుని బాలట్ పెట్టెలను తారుమారు చేయిస్తారు. లేకపోతే రౌడీలచేత కొట్లాటలు లేవదీయించి, శాంతి భద్రతలు లేవు కనుక ఎన్నికలు జరపటానికి వీలులేదని ఉత్తరువు చేయిస్తారు. మనదేశంలోమటుకు వ్యవహారం అంత ముదరలేదనుకుంటాను."

"అయితే ఎన్నికఫలితాలు ప్రకటన కావటంతో మీరు చేతులు కడుక్కుంటారన్నమాట."

"నిజానికి అంతే. అయితే నేనుమాత్రం తీవ్రంగా ఆలోచించి ఒక ఉపాయం కనిపెట్టాను."

"ఏమిటది ?"

"ఏ పరిస్థితుల్లోనూ మనవాళ్లకు గెలిచే అవకాశం లేదనుకోండి. అప్పుడు గుప్‌చిప్‌గా మనవాళ్ళు కొందరికి ఎదటిపార్టీ టిక్కెట్లను సంపాదించాలి. ఎన్నికలయిన తరవాత వాళ్ళు ఆ టిక్కెట్లను చించిపారేసి, మన టోపీలను పెట్టుకుంటూరు."

"అది సక్రమంగా ఉండదేమో ?"

"ఎందుకు ఉండదు ? ఎన్నిక అయిన వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా ఎవ్వరూ అడగటానికి హక్కులేదు. ప్రజలకు రాజ్యాంగంలోనే ఆ హక్కు లేదు. ఇంక టరం పూర్తయేవరకూ మన్ని అడిగే దెవరు ?"

"రెండో టరంలో టిక్కెట్లు ఇచ్చేదెవరు ?"

"అప్పుడు మనం చేసిన పనులకి 'పశ్చాత్తాప' పడి, తిరిగిపార్టీలో జేరతాంగా!"

ఇంజనీరుగారి అఖండప్రజ్ఞకు నిశ్చేష్టుణ్ణయినాను. కాని ఇంతలో ఆయన బల్లమీద ఫోను మోగటంవల్ల సందు చూచుకుని గాయటపడి, గుక్క తిప్పుకున్నాను. ★

# తెగిన జోడు

(17-వ పేజీ తరువాయి)

ర్పింపడానికి ? ఈ శనిగాడిని అవతలి ఫుట్‌పాత్ మీద చూసే, ఎక్కడ పిలుస్తాడోనని తలొంచుకొని గొబ్బిదాటుగా పోతున్నా. పోనీ పోతున్నాడుగదా అని ఊరుకోవచ్చునా, మహా దొచకార్యమున్నట్టు వచ్చాడు. వాడొక్కడే అయితే నాకింత కోపం వచ్చేదికూడా కాదు. వాడి వెంట మరో ఇద్దరు కూడా అఘోరించారు...ఛీ...ఛీ...ఇవాళ ఇంతకూ లేచిన వేళ మంచిది కాదని తిట్టుకున్నా. "ఏంరా...మాట్లాడవేం......ఏమిటలా బిత్తరపోయి చూస్తున్నావు ?" అన్నాడు తిరిగి శాస్త్రి. "ఏదో పరాగ్గాపోతున్నా లేరా"అన్నాను. శాస్త్రివాళ్లిద్దరినీ నాకు పరిచయంచేశాడు. పరస్పరం నమస్కారాలు సమర్పించుకున్నాం. "ఏమిట్రా చేతిలో పొట్లం ?" అని శాస్త్రి ప్రశ్నించాడు. నా గుండె గతుక్కుమందంటే నమ్మండి. అసలు వీడికీ అజలన్నీ ఎందుకూ అంట. ఏ మనుకుంటే ఏం లాభం ? ఇంతకూ నన్ను భగవంతుడు పరాభదావాగ్నిలో మసిచేయాలనుకున్నాడో ఏంపాడో ననిపించింది. కళ్లకు కనపడేవాడైతే, కాళ్లావేళ్లాబడి బ్రతిమాలే వాడిని. అంతగా వినకపోతే, జీతంవచ్చాక ఒక రెండురూపాయలు లంచమన్నా ఇచ్చేవాడిని, ఆనెల బడ్జెటులో అబ్బిగాడి పాల ఖర్చు మార్చేసి. ఒప్పుకుంటాడా అనేది తర్వాత సంగతి. లంచానికి కానిపనంటూ ఉంటుందా మీరే చెప్పండి. ఇంతకూ శాస్త్రి ప్రశ్నకు నీళ్ళు నమలాల్సి వచ్చింది. "కొత్త చెప్పులు కొన్నావా." అన్నాడు. "ఊఁ" అంటే అంతటితో ఆ ప్రసంగం తెగిపోతుంది కదా అనుకొని వినపడీ వినపడనట్లు"ఊఁ" అన్నాను. కానీ లోపల భయం పీకుతూనే ఉంది. ఎక్కడ చూపెట్టమంటాడోనని. వీడి పిల్లిచెవులు చిల్లులు పడ వాడు అడగనే అడిగాడు, "ఏదీ...చూపెట్టు"మని. పరాభవం తప్పదనుకున్నాను. "హే గోపాల కృష్ణా ! ఆపద్బాంధవా ! నామానం రక్షించవా!" అని ద్రౌపదిలా కృష్ణుణ్ణి ప్రార్థిస్తే అనుకున్నాను. కాని ఆ మాయదారి కృష్ణుడికి నా మొర వినే యోగ్యతేవుంటే, దివ్యంగా ఉండేవాడే ! లేదు కాబట్టే అవతారం ఏనాడో చాలించాడు. నేను శాస్త్రిమాట వినిపించుకోకుండా మాట తప్పిద్దామని ప్రయత్నిస్తున్నా, వాడు చంకలోంచి పొట్లం లాగనే లాగాడు. ఇంకేముందీ ! నా బ్రతుకు బండారమైంది. ముగ్గురూ పకపకా నవ్వారు. తలెత్త లేకపోయాను. మొహాన నెత్తురుచుక్క ఉందో లేదో కూడా సందేహాస్పదమే ! వాళ్ళ నవ్వులు నన్ను పిచ్చెత్తించాయి. నాలో ఉక్రోషం ఉరకలు పెట్టింది. కోపంకట్టలు తెగిపారింది. "ఎందుకూ పకపకానోరంతా తెరుచుకు నవ్వుతారు ?...అంత నవ్వే వాళ్ళు, ఒక చెప్పులజోడుకొనివ్వకూడదూ దమ్ములుంటే "అన్నాను. "శాంతించరా బాబు...శాంతించు" అంటూ శాస్త్రివీపు మీద తట్టాడు. "ఏడ్చావులే" అంటూ వాడిచేతిలోంచి ఆ తెగినజోడునులాక్కొని తిరిగి చూడకుండా నడకసాగించా. వెనకాల వాళ్లింకా నవ్వుతూనే ఉన్నారు. ఛీ... ఛీ...ఈ తెగిన జోడు ఎంత ఏడిపిస్తున్నది. ఎంత పగసాధిస్తున్నదో చూశారూ? ఇవి ఇలాగే చంకన పెట్టుకొని నడుస్తుంటే, ఇంటికి పోయేలోపల ఇంకా ఎన్ని పరాభవాలు జరుగుతాయోనని భయపడ్డాను. పోనీ ఎక్కడైనా అప్పుజేసి, కొత్తజోడు కొందామా అనిపించింది. సరే ఏమౌతే అవుతుందని, ఆ తెగిన చెప్పులజోడును, ఎవరూ చూడకుండా, ప్రక్కనేవున్న చెత్తకుండిలోకి విసిరాను. కాని తర్వాత ఎందుకు పారేశానా అనిపించింది. రెండున్నరసంవత్సరాలనుంచివాడుతున్నానూయె. నన్నాశ్రయించుకున్న జోడును దిక్కులేని దాన్నిగా చేసి చెత్తకుండిలో పారేశానే అనిపించింది. వాటిమీదగల మమకారంతో ఆ చోటును వదలలేక వదలేక, వెనక్కి తిరిగి తిరిగి చూస్తూ నీరసంగా ఇంటిమొహం పటాను. ★

ప్రపంచ ప్రఖ్యాత మద్రాసు నశ్యం

★ ★

నాణ్యతయే దానిఘనత



ఒకసారి కొంటే తిరిగి వదలిపెట్టరు

★ ★

నశ్యములలో ఉత్తమమైనది పట్నం నశ్యమే. కాని అత్యుత్తమమైనది, అందరూ కోరునది, కారం, నాణ్యత, సువాసన గలది. అప్పాదురై నశ్యమే.

అ. అప్పాదురై ముదలియార్ & సన్

93, ఆచారప్పన్ వీధి, * మద్రాసు-1.